


www.tharanam.net

# తరణం
THARANAM
POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం** జూన్ 15, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - శుక్ల పక్షంతిథి:నవమి రా12.52 వరకువారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం:ఉత్తర ఉ7.33 వరకుతదుపరి హస్త
యోగం:వ్యతీపాతం రా7.52 వరకుకరణం:బాలువ ఉ11.52 వరకుతదుపరి కౌలువ రా12.52 వరకు
వర్జ్యం:సా4.51 - 6.38దుర్ముహూర్తము:ఉ5.28 - 7.13అమృతకాలం:తె3.30 - 5.16
రాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 244 వైఎస్ఆర్/కడప శనివారం 15 జూన్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00
Vol : 08 Issue : 244 YSR/KADAPA Saturday, 15 June 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జులై 22న కేంద్ర బడ్జెట్.. జులై 3న ఆర్థిక సర్వే

దిల్లీ: జూన్ 14. (తరణం బ్యూరో)మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక వర్షాకాల సమావేశాలకు కూడా షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది.జులై 22 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు ఈ సెషన్ నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో తొలి రోజే కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్అ 2024)ను ప్రవేశపెట్టనుందట. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.కొత్తగా ఏర్పడిన 18వ లోక్‌సభసమావేశాలు జూన్ 24 నుంచి జులై 3వ తేదీ వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. తొలివిడత సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నికకు తీసుకునే సమయాన్ని మినహాయిస్తే కేవలం అయిదు పనిదినాలే ఉంటాయి. ఈ స్వల్పకాలంలో బడ్జెట్ ప్రవేశపెట్టి, దానిపై చర్చించడం సాధ్యం కాదని భావించిన కేంద్రం.. వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికఈ క్రమంలోనే జులై 22 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు వర్షాకాల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. తొలి రోజున కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. అంతకంటే ముందు ప్రత్యేక సమావేశాల చివరి రోజైన జులై 3న ఆర్థిక సర్వేను పార్లమెంట్ ఎదుట ఉంచనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ



ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు.

# పూర్తి స్థాయిలో బలగాలను వినియోగించండి

## కశ్మీర్ ఉగ్రవాదంపై సమీక్షలో మోదీ



దిల్లీ, జమ్మూ: జూన్ 14. (తరణం బ్యూరో)వరుస దాడుల నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు పూర్తిస్థాయి శక్తిసామర్థ్యాలతో బలగాలను వినియోగించాలని ప్రధాని నరేంద్రమోదీ ఆదేశించారు.అక్కడి పరిస్థితులు, ఇటీవల బస్సుపై ఉగ్రదాడి గురించి గురువారం ఆయన ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహించారు. బలగాల మోహరింపు తీరుపై జాతీయ భద్రత సలహాదారుడు అజీత్ డోభాల్, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలతో కూడా ఆయన చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నుంచి వివరాలు తెలుసుకున్నారు. నిర్బంధంలో 50 మంది వైష్ణోదేవి మాత ఆలయానికి వెళ్తున్న యాత్రికుల బస్సుపై ఇటీవలి ఉగ్రదాడి ఘటనకు సంబంధించి 50 మందిని నిర్బంధంలో తీసుకోవడంతోపాటు రియాసి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోనూ అన్వేషణ సాగిస్తున్నట్లు భద్రత బలగాలు తెలిపాయి. నార్వాల్ బైపాస్ ప్రాంతంలో ఇద్దరు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో సోదాలు నిర్వహించారు. దాడులకు పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను పోలీసులు విడుదల చేశారు. వారి సమాచారం తెలిపిన వారికి రూ.20 లక్షల బహుమతి ప్రకటించారు. కరువా, సాంబా, జమ్మూ జిల్లాల్లో కూడా ఉగ్ర ముప్పు పొంచిఉందన్న సమాచారంతో బలగాలను అప్రమత్తం చేశారు. కశ్మీర్ బడుల్లో జాతీయగీతం తప్పనిసరి శ్రీనగర్: ఐక్యత, క్రమశిక్షణ పాదుకొల్పడానికి ఉపయోగపడేలా పాఠశాలల్లో రోజూ ఉదయాన్నే విద్యార్థులంతా అసెంబ్లీ అయినప్పుడు ముందుగా జాతీయగీతాన్ని తప్పనిసరిగా ఆలపించాలని జమ్మూకశ్మీర్ విద్యాశాఖ అన్ని పాఠశాలలకు ఆదేశాలిచ్చింది.

# మండల కేంద్రాలు, పట్టణాల్లో రిమోట్ వర్క్ స్టేషన్లు:

## ఇంట్లో ఉంటూనే పనిచేసుకునేలా ప్రణాళిక
## ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం
## విద్యార్థులతో సీఎం చంద్రబాబు

అమరావతి: జూన్ 14 (తరణం బ్యూరో)"మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం.ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు.చేయూత ఇచ్చే బాధ్యత తీసుకుంటాంఇంటర్మీడియట్ విద్యార్థి: అందరికీ ఐటీ అంటే ఆసక్తి ఉండదు. హోటల్ మేనేజ్‌మెంట్, ఫిల్మ్ మేకింగ్ వంటి ఇతర రంగాల్లోనూ అవకాశాలు అందుకునేలా యువతను ప్రోత్సహించాలి. చంద్రబాబు: ఇది చాలా మంచి ఆలోచన. ఉదాహరణకు పవన్‌కల్యాణ్‌కు ఆయన అన్నయ్య చిరంజీవి కొంత నటన నేర్పించారు. దాన్ని అందిపుచ్చుకుని ఆయన స్వయంకృషితో పైకి ఎదిగారు. అందరికీ అలాంటి ఆసరా లభించదు. ప్రభుత్వంగా మేము ఆ బాధ్యత తీసుకుంటాం. అవకాశాలు బాగుండే రంగంలో నైపుణ్యశిక్షణ ఇప్పిస్తాం. విదేశాల్లో నర్సు ఉద్యోగాలకు డిమాండు ఉంది. అలాంటి రంగాల్లో



ప్రోత్సహిస్తాం. స్టార్టప్‌లు.. సమస్యల్ని అధగమించేలా ప్రణాళికఓ విద్యార్థి: యువత స్టార్టప్‌లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సాయం చేయాలిచంద్రబాబు: యువతకు సరైన శిక్షణ, చేయూత లభించకపోవడం వల్లే స్టార్టప్‌లు విఫలమయ్యాయి. ఈ సమస్యల్ని అధిగమించేలా ప్రణాళిక రూపొందించి సాయం అందిస్తాం. నాణ్యమైన విద్య లభించేలా రాష్ట్రమంతటా ఇంజినీరింగ్ కళాశాలలు పెంచాం. దాన్ని అందిపుచ్చుకుని మనవాళ్లు ప్రపంచమంతటా విస్తరించారు. తెదేపా ప్రభుత్వం వల్ల వారికి మంచి జరిగిందని భావించి సొంత డబ్బులు పెట్టుకుని ఏపీకి వచ్చి ఓట్లు వేశారు. దాన్ని నేను ఎప్పటికీ మరిచిపోను.

# ఇకపై జమ్మూకశ్మీర్ పాఠశాలల్లో జాతీయ గీతం తప్పనిసరి



శ్రీనగర్: జూన్ 14 (తరణం బ్యూరో)దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు ప్రార్థనా సమయంలో జాతీయ గీతాన్ని పాడుతారు. అయితే, జమ్మూకశ్మీర్ లోని పాఠశాలల్లో జాతీయ గీతాన్ని కచ్చితంగా ఆలపించాలనే నియమం లేదు.దీనిపై పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కేంద్రపాలిత ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లో ఉదయం ప్రార్థనా సమయంలో ఈ గీతాన్ని తప్పనిసరి చేయాలని జమ్మూ కశ్మీర్ పాఠశాల విద్యా శాఖ ఆదేశించింది. ఉదయం నిర్వహించే అసెంబ్లీ విద్యార్థుల మధ్య ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తుందని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.ఈ సమయంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం కోసం వక్తలను ఆహ్వానించాలని సూచించారు. విద్యార్థులకు సమాజంలోని పరిస్థితులు, భిన్నమైన సంస్కృతులు, చారిత్రక విషయాలు, పర్యావరణంపై అవగాహన వంటి 16 అంశాలను పాఠశాలల్లో తప్పనిసరిగా పాటించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# కువైట్ అగ్నిప్రమాదం.. కేరళ చేరుకున్న 45 మంది భారతీయుల మృతదేహాలు

కొచ్చి: జూన్ 14 (తరణం బ్యూరో)కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో బుధవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు.ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుందన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు.కువైట్ మృతుల్లో ముగ్గురు ఏపీవాసులుమృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన ) గురువారం రాత్రి ఓ విమానాన్ని కువైట్ చేరుకొంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు



ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం దిల్లీకి వెళ్లనుంది.

# మాధవిరెడ్డి గెలుపుమొక్కు తీర్చుకొన్న తెలుగుదేశం శ్రేణులు

## -పాదయాత్రగా తిరుమలకు.తీర్థ, ప్రసాదాలు ఎమ్మెల్యే మాధవి రెడ్డికి అందజేత.



కడప, చిన్న చౌక్, జూన్ -14-(తరణం విలేఖరి)-కడప నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెడ్డప్పగారి మాధవిరెడ్డి గెలవడంపై హర్షం వ్యక్తంచేస్తూ టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ఉపాధ్యక్షుడు లోకేష్, ఫరీద్, శ్రీనులు తిరుమల పాదయాత్ర విజయవంతంగా ముగించుకొని కలియుగదైవం వెంకటేశ్వరస్వామి సన్నిధినుంచి తీసుకొచ్చిన తీర్థ, ప్రసాదాలను శుక్రవారం ఎమ్మెల్యే మాధవిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రభవిష్యత్తును, కడపనగర అభివృద్ధిని దృష్టిలోఉంచుకుని ప్రజలిచ్చిన తీర్పుతో ఆ కలియుగదైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ముందడుగువేసి కడపను అభివృద్ధిపథంలో నిలుపుతానని తెలిపారు.

# లక్షల మంది చూపు తొలి సంతకం వైపు



లక్కిరెడ్డిపల్లె, జూన్ 14 తరణం విలేఖరితెలుగుదేశం పార్టీ మేనిఫెస్టిలో తొలి సంతకమైన డీఎస్సీపై అభ్యర్థులు ఆశాజనకంగా ఉన్నారు. అందుకు కారణం గత ప్రభుత్వం రెండు పర్యాయములు టెట్ మాత్రమే నిర్వహించి డీఎస్సీకి నోచుకోకపోవడం డీఎస్సీ అభ్యర్థులను తీవ్రంగా నిరాశపరిచింది .కావున లక్షల సంఖ్యలో నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తొలి సంతకం డీఎస్సీ పేర్కొనడం ప్రభుత్వం అధికారంలోనికి రావడం ఎంతోమంది డిఎస్సీ అభ్యర్థులకు తమ కల సహకారం అయ్యే రోజులు దగ్గరలో ఉ న్నాయని ఆశాజనకంగా ఉన్నారు.

# శ్రీ బాలా త్రిపురా సుందరి అమ్మవారి కి విశేష పూజలు..







నెల్లూరు జూన్ 14(తరణం బ్యూరో )సైదాపురంలో కొలువై ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి రాహుకాల పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఉభయ దాతలుగా జాఫలాపురం సర్పంచి క్రిష్ణం రాజు,శిరీషా నాయుడు వ్యవహరించారు.

# చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం.

## నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ.

మదనపల్లి జూన్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అతలాకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్ట దానికి పొలిటికల్ లెజెండ్ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి ముఖ్య మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకొని డీఎస్సీ పైన తొలి సంతకం చేశారని మదనపల్లి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పేర్కొన్నారు. శుక్రవారం బాకావాని తోపు లో గల దోభీఘాట్ లో అమ్మవారి దేవాలయం నందు 501 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయడు కి శ్రీవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రానికి పూర్వవైభోగం రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అసెంబ్లీ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ, ప్రణయ్ రాయల్, జశ్వంత్, కరుణాకర్, విగ్నేష్,



నిఖిల్, సాయి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటికొకరు రక్తదానంచేద్దాం- బాధితుల ప్రాణాలను కాపాడుదాం

## -కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, కడపనగరం.

కడప, చిన్న చౌక్, జూన్-14-(తరణం విలేఖరి)-ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఇంటికొకరు రక్తదానం చేయడంవల్ల రక్త కొరతతోపోయే ఎన్నోప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. అన్ని దానాల్లోకన్నా రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకువచ్చిన పార్టీకార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్మికనాయకులు, నాయకులు, యువజన కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం జిల్లాఅధ్యక్షుడు మామిళ్ళ నరసింహులు, కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు అశోక్ రావు, జిల్లా కార్యదర్శి యశ్వంత్, యువ నాయకులు రషీద్ ఖాన్, సునీల్, వినయ్ కుమార్, శీను, మరికొందరు రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో



పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, సలావుద్దీన్, రమణారెడ్డి, కులాయప్ప, శ్యామలాదేవి, సుజాత రెడ్డి, కార్మిక నాయకులు అరుణ్ కుమార్, విక్కీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు సుశీల్ కుమార్, అమర్, ఉత్తన్న, రాజా, బాబు, పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# సామాజిక పెన్షన్లు పెంపు పైన హర్షం.

## విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు, వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు మౌలాలి.

మదనపల్లి జూన్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కొత్తగా కొలువు దీరిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్లు మొత్తాన్ని పెంచడం పైన విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు, వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు మౌలాలిహర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండ్ నందు వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మౌళాలి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పించన్ పథకానికి రూ.3 వేలు ఉన్న పెన్షన్ ను రూ. 4వేల రూపాయలకు పెంపు తో పాటు వృదులు, వితంతువులు, ఒంటరి మహిళలు,నేతన్నలు, మత్యకారులు, హెచ్ఐవి బాధితులు, హిజ్రాలకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కుష్ఠ వ్యాధి తో వైకల్యం సంభవించిన వారికి 6 వేలు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజికి ముందున్న కిడ్ని వ్యాధిగ్రస్తులకు 10 వేలు, మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయిలు




చొప్పున ఇవ్వడం హర్షించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట పతి, గోపాల్, శ్రీరాములు, సోమశేఖర్ రెడ్డి, థామస్, దొర స్వామి తో పాటు పెన్షనర్లు పాల్గొన్నారు.

# ఆర్టీఐ చట్టంతో వినియోగదారుల సమస్యలు పరిష్కరించుకోవచ్చు

## ..కాంద్రేగుల వెంకటరమణ

(అనకాపల్లి.జూన్14,తరణం ప్రతినిధి)ఆర్టీఐ చట్టం సహాయంతో వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవచ్చు ... సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆర్టీఐ చట్టం రిసోర్స్‌పర్సన్,రాష్ట్ర అవార్డుగ్రహీత కాంద్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ అనకాపల్లి శాఖ ఆధ్వర్యంలో చేబోలు రామమూర్తి మెమోరియల్ ల్కెన్స్ సర్వీస్ సెంటర్ హాలులో 'ఆర్టీఐ చట్టం-వినియోగం' అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రశ్నించేతత్వం పెరిగిన కొద్దీ ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందని,అయితే ప్రశ్నించే హక్కు ఉంది కదా అని బాధ్యతలు విస్మరించకూడదని,ప్రశ్నపై అవగాహన,విషయ పరిజ్ఞానం చేయూతగా కదలాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ రికార్డులను పరిశీలించుకునే హక్కు ప్రతి పౌరునికి ఉ ందన్నారు. కోరుతున్న సమాచారాన్ని సూటిగా,స్పష్టంగా దరఖాస్తుదారులు కోరాలన్నారు.ఆర్టీఐ, వినియోగదారుల చట్టాలపై అవగాహన ఉన్నట్లైతే సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారాన్ని తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు.అవినీతి, అధికార దుర్వినియోగాన్ని ఆర్టీఐ చట్టంతో నిరోధించవచ్చని కాంద్రేగుల వెంకటరమణ అన్నారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వి.వెంకటరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి



బి.అప్పలరాజు,సభ్యులు దారా జగన్నాధరావు, ఎన్.ఎస్.ప్రకాష్‌గుప్త,పూసర్ల సుధీర్,బి.పద్మరాజు పాల్గొన్నారు.అనంతరం డాక్టర్ జి.సుబ్రం మెమోరియల్ ట్రస్టు నుంచి లయన్స్ క్లబ్ తరుపున కాంద్రేగుల వెంకటరమణ పేద విద్యార్ధికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీలం కిరణ్ కుమార్

నెల్లూరు జూన్ 14(తరణం బ్యూరో )ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు..మెగా డీఎస్సీతో పాటు ఇతర నాలుగు దస్త్రాలపై సంతకం చేశారని టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్, తదితరులు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులు.వృద్ధులకు నాయకులు స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడుతూ.. చెప్పినట్టు గానే మా నాయకుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ పై సంతకం చేశారు. దీనివలన 16347 టీచర్ల పోస్ట్ లను భర్తీ చేయొచ్చు అని అన్నారు.ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు పై సంతకం చేశారు.పెన్షన్ ను 3000 వేల నుండి 4000 వేలుకు పెంచుతున్నట్టు సంతకం చేశారు.యువత నైపుణ్య గణన ఇచ్చే దానిపై సంతకం చేశారు.పేద వాడికి అన్నం పెట్టాలానే ఉద్దేశంతో అన్నా క్యాంటిన్ ల పునురుద్ధరణ పై సంతకం చేశారు.పరిపాలన లో చరిత్రలో నిలిచిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి



శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు. శివకుమార్,ఇశ్రాయిల్ కుమార్,లీలావతి,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# వరగలి క్రాస్ రోడ్డు లో వెనుక వైపు నుండి లారీఢీ కొట్టడంతో కారు పల్టీలు







నెల్లూరు జూన్ 14(తరణం బ్యూరో )చిల్లకూరు మండలంలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న కోల్డ్ స్టోరేజ్ వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి.కారును లారీ ఢీ కొనడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది.కోట ప్రాంతానికి చెందిన కొండూరు సులోచనమ్మ కుటుంబ సభ్యులతో కలిసి వైద్యం కోసం నెల్లూరు ఆసుపత్రికి కారులో బయలుదేరారు. చిల్లకూరు మండలంలోని వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న కోల్డ్ స్టోరేజ్ వద్దకు రాగానే.. వెనుక వైపునుండి అదే మార్గంలో నెల్లూరుకు వెళుతున్న లారీ ఢీ కొంది. దీంతో కారు పల్టీలు కొట్టింది. కారులో ఉన్న సులోచనమ్మ తీవ్ర రక్త గాయాలయ్యాయి. మిగతా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు క్షతగాత్రులు గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు ప్రతిభ పెంపొందించుకోని రాణించాలి.

## ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా.

## ఘనస్వాగతం పలికిన విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు.

మదనపల్లె జూన్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యాలు,సృజనాత్మకతను వెలికి తీయడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని శాసన సభ్యులు యం.షాజహాన్ బాష సూచించారు. శుక్రవారం మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూలును ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాష మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అద్దం పట్టే అన్ని అంశాలను క్రోడీకరించి రాణించాలని సూచించారు. ప్రస్తుతం చిన్నారులు సెల్ ఫోన్, సోషియల్ మీడియా మోజులో పడి తెలివి తేటలను కోల్పోతున్న తరుణంలో క్రీడలు ఎంతో ఉపయోగకరంగా కనిపిస్తోందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని ఆకాంక్షించారు. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను విద్యతోపాటు క్రీడలు, సామాజిక స్పృహ తదితర అంశాలలో ఉన్నతంగా



తీర్చిదిద్దడమే తమ విజయ రహస్యమని తెలిపారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, గంగారపు రామ్మూర్తి నాయుడు,బెల్లె రెడ్డి ప్రసాద్,నాగూర్ వలి,ఖాజా హుస్సేన్, ఇంతియాజ్,చిన్ని,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,శీనా నాయక్, మనోహర్,మేకల విజయ మోహన్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ,రాధమ్మ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట.జూన్ 14(తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడుని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజుఇరువురి నాయకుల మధ్య పలు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలియజేశారు.ఈకార్యక్రమంలో రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ అహ్మద్,బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,గోరాన్ చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్




అన్నమయ్య జూన్ 14( తరణం బ్యూరో)బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, జూన్17వ తేదీ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు.రాయచోటి పట్టణంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.



జంతువధశాల నందు వచ్చే వేస్ట్ ను దూరంగా చేయాలని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 34 వ వార్డు నందు డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని కాలువలలో మురికిని తొలగించి సమస్య పరిష్కరించాలని 34 వ వార్డు ముస్లిం మత పెద్దలు జాయింట్ కలెక్టర్ కు సూచించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని జెసి మున్సిపల్ అధికారులకు తెలిపారు.రాయచోటి పట్టణంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేట కోసం వెళ్లి అడవిలో మిస్ అయిన సుదర్శన్ మృతదేహం లభ్యం..



లక్కీరెడ్డిపల్లి , జూన్ 14 తరణం విలేఖరిమండలం పాలెం గొల్లపల్లి అడవుల్లో గత నెల 25వ తేదీన వేటకు వెళ్లి మిస్సింగ్ అయిన సుదర్శన్ మృతదేహం అడవిలో చెట్టుకు ఉరి వేసుకుని ఉన్నట్టు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చిన పశువులకాపరులు వెంటనే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కీరెడ్డిపల్లి ప్రభుత్వ అస్పత్రికి తరలింపు సుదర్శన్ మృతికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సింది.

# అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిభిరం

అన్నమయ్య జూన్ 14 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు డాక్టర్ సయ్యద్ మైనూద్దీన్ తెలియజేశారు.శిబిరం లో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు మాట్లాడుతూ రక్తదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని, యువకులు ఈ విధంగా ఉత్సాహంగా రక్తదానం చేయడం అభినందనీయమని, రక్తదాతలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మరియు ఆరోగ్యం గా ఉన్న ప్రతి ఒక్కరూ 3నెలలకొకసారి నిర్భయంగా వచ్చి రక్తదాన చెయ్యవచ్చు అని అలాగే తరుచుగా రక్తదానం చేసిన వారే కాకుండా కొత్తగా రక్తదానము



చెయ్యని వారు రక్త దానం చెయ్యడానికి ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రక్త నిధి సిబ్బంది నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, అలాగే రక్త దాతలు సమీర్ అరుణ్, మస్తాన్, రియాజ్, జుబేర్, మహమ్మద్, ఉస్మాన్,ఇన్నాల్ తదితరులు పాల్గొన్నారు.

15.06_Thur-Tharanam 1-8.qxd 6/14/2024 8:36 PM Page 4



# టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### ధన్యవాదాలు తెలిపిన జిల్లా న్యాయవాదులు
### ఉచిత పథకాల సొమ్మును అమరావతి అభివృద్ధికి ఇచ్చేద్దాం
### రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చిన రాయచోటి న్యాయవాదులు

అన్నమయ్య జూన్ 14( తరణం బ్యూరో)ప్రజల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండవ సంతకాన్ని చేసినందుకు అన్నమయ్య జిల్లా రాయచోటి న్యాయవాదులు సంఘం అధ్యక్షులు ఎన్ .ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి. రెడ్డయ్య ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలుపడానికి శుక్రవారం రాయచోటి కోర్ట్ ఆవరణలో చంద్రబాబు నాయుడు గారి ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి ఆయనకు బొకే ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం న్యాయవాదులు మూడు నెలల పాటు కోర్టు విధుల బహిష్కరణ వివిధ రూపాలలో చేసిన ఉద్యమాన్ని గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్యమాన్ని గుర్తించి టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడానికి సిద్ధం అవ్వడం ఆనందదాయకమని ఇందుకోసం ఆయనకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఉచిత పథకాల సొమ్మును ప్రభుత్వానికే ఇచ్చేద్దాం! అమరావతిని అభివృద్ధి చేసుకుందాం వృద్ధుల పెన్షన్, పిల్లల చదువుల కోసం ఇస్తున్న సొమ్మును, దివ్యాంగుల పెన్షన్ లాంటి ముఖ్యమైన పెన్షన్లు తప్ప మిగిలిన అన్ని రకాల ఉచిత పథకాల సొమ్మును ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినప్పటికీ అదే సొమ్మును రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేసి శాశ్వత ఆదాయాన్నిచ్చే అమరావతి అభివృద్ధికి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ తోడ్పడాలని



భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఉపాధి కోసం హైదరాబాద్ బెంగళూరు చెన్నై పట్టణాలకు తరలిపోతున్న యువత కు అమరావతి లోనే ఉపాధి దొరికే విధంగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మనిషికి కాళ్లు చేతులు విరగ్గొట్టి మూల పడేసిన విధంగా జగన్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా అభివృద్ధి అనే కాళ్ళను నరికివేసి రాష్ట్రాన్ని మూలన పడేసిందని అన్ని రంగాలలో చతికిలబడిన రాష్ట్రాన్ని బాగు చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం సహాయ కార్యదర్శి డి నాగముని, రాజ్ కుమార్ రాజు ఆనంద్ కుమార్ ధనుంజయ్ కుమార్ కృష్ణయ్య చిన్నయ్య ఉదయగిరి రామాంజనేయులు హుమయూన్ భాష, వరలక్ష్మి , సుబ్బరాయుడు, ఖిజరాలి, జూనియర్ ఆనంద్ ఉత్తేజ్ కుమార్ ఇలియాస్ బాషా న్యాయవాద గుమస్తా సంఘం నాయకులు వీర నాగయ్య నాగరాజా పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలియజేశారు.

## హోమ్ మినిస్టర్ అనిత ను సత్కరించిన పీలా గోవింద,సురేంద్ర మళ్ల



(అనకాపల్లి.జూన్ 14,తరణం ప్రతినిధి)అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వినర్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ మా స్నేహితురాలు ఉ ద్యోగు స్థాయి నుండి హెూం మినిస్టర్ గా ఎదిగిన సందర్భంలో విశాఖ, అనకాపల్లి,ఉమ్మడి జిల్లాలోనే ఏకైక మంత్రిగా, పాయకరావుపేట నియోజకవర్గం నుండి మొదటి మంత్రి వంగలపూడి అనిత కావడం శుభపరిణామం అని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో హెూమ్ మినిస్టర్ గా అనిత కు ఇవ్వడం మా అనకాపల్లి పార్లమెంటుకి గర్వకారణంగా భావిస్తున్నామని తెలియజేస్తూ హెూం శాఖ,విపత్తుల నిర్వహణ శాఖ అనిత ను అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, మల్ల సురేంద్ర,పి సురేష్ చౌదరి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### డిఎస్పీ సీతారామయ్య



కర్నూల్ జూన్ 14 తరణం బ్యూరో బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పి సీతారామయ్య మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి , తహసిల్దార్ శేష రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాల్ కార్యాలయంలోఏర్పాటుచేసిన శాంతియుత కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి సీతారామయ్య



మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ,పట్టణ గ్రామీణ సిఐలు ఎస్సైలు హాజరయ్యారు .అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణం ప్రశాంతతకు మారుపేరని బక్రీద్ పండుగ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మత పెద్దలు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకు పాలాభిషేకం చేస్తున్న వృద్ధులు



రాజంపేట. జూన్ 14 (తరణం ప్రతినిధి ) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్ 4వేలకు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ వృద్ధులు బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రాజంపేట మండలం మిట్ట హరిజనవాడలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు ఆధ్వర్యంలో పెన్షన్ తీసుకుంటున్న వయోవృద్ధులు బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో కొల్లా వారి పల్లి సర్పంచ్ మహేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు శ్రీకారం

### హామీ ఇచ్చిన ఐదు పథకాలకు చంద్రబాబు తొలి సంతకం.
### రాష్టానికి శుభపరిణామం
### మెగా డీఎస్సీతో 16,347 పోస్టులు.

కమలాపురం జూన్ 13(తరణం విలేఖరి) రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు స్వీకరించడం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అయినా మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ల పెంపుదల, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పథకాలపై తన తొలి సంతకం చేయడం ద్వారా రాష్ట్రానికి ఒక శుభపరిణామం జరిగిందని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి, రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈరోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం తో టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమై రాష్ట్రంలో ఓ అరాచక విధ్వంసం ఒక కాండజరిగిందన్నారు, ఈ నేపథ్యంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలన పై విరక్తి చెంది నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ఏకపక్ష విజయాన్ని కల్పించారని అన్నారు. చంద్రబాబు రాకతో రాష్ట్రానికి మరోసారి



స్వాతంత్రం వచ్చినంత పరిస్థితి నెలకొందన్నారు. కడప జిల్లాలో స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ఇదివరకే లోకేష్ ను కలిసినట్లు వారు తెలిపారు.ఈనెల 19న ఎమ్మెల్యే చైతన్య రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు. అందులో వాలీబాల్, కబడ్డీ ఉమ్మడి జిల్లా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . మీడియా సమావేశంలో పల్లె రామ సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి ,శంకర్ యాదవ్ లు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులు



(అనకాపల్లి.జూన్14,తరణం ప్రతినిధి)అనకాపల్లి బీజేపీ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేశ్ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం వేకువజామున దర్శించుకుని అభిషేక సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితంలో అనకాపల్లి ఎంపీగా భారీ మెజారిటీతో ప్రజలు తనను గెలిపించారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రోజునే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం అనంతరం స్వామి వారి దర్శనం కొరకు తిరుమలకు కుటుంబసమేతంగా శుక్రవారం నాడు వస్తామని ముందుగా అనుకున్నట్లుగానే స్వామి వారి దర్శనం కు రావడం జరిగింది అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో ఐదు సంవత్సరాల రాక్షస పాలన వీడి రామరాజ్యం వచ్చిందని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీర్వాదం కూటమి ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రజల మీద ఉండాలి అని తెలియజేసారు.

## డీఎస్సీ అభ్యర్థులు సీఎం ఫోటోకు పాలాభిషేకం

లక్కిరెడ్డిపల్లి జూన్ 14 తరణం విలేఖరిమండలంలోమెగా డీఎస్సీ జాబ్స్ వదిలిన సందర్భంగా మన ప్రియతమ నాయకుడు సిఎం చంద్ర బాబు నాయుడు వారికి మరియు రాముడు అన్నగారికి లక్కిరెడ్డీ పల్లి నందు ఉన్నా నిరుద్యోగులు మరియు డీఎస్సీ, బీఈడీ చదివిన వారు అందురు హాజరు అయ్యే, లక్కిరెడ్డీ పల్లి కూడలి నందు పాల అభిషేకం పకీరయ్య ఆధ్వర్యంలో మరియు ముఖ్య అతిథులుగా డాక్టర్ సఫీ నాయక్ పకీరయ్యా ,మదన్ వేల్పుల సిద్ధా వారు,శేఖర్ పూజారి ,నాగరాజ విశ్వనాథ్ ,బొల్లు చంద్ర మరియు పెద్దలు ఇంకా కొంతమంది హాజరుకావడం జరిగింది. మా ఆహ్వానం మేరకు అందురు హాజరు అయ్యారు



15.06_Thur-Tharanam 1-8.qxd 6/14/2024 8:36 PM Page 5



# క్యూ న్యూస్ యాంకర్ మేనం శ్యామ్ ను పరామర్శించిన..తీన్మార్ మల్లన్న టీం సభ్యులు



పఠాన్ చేరు, జూన్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోకవర్గంలోని భేల్ జనరల్ ఆసుపత్రి లో అనారోగ్య సమస్యతో గత ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న క్యూ న్యూస్ ఈవెనింగ్ న్యూస్ రీడర్, యాంకర్ మేనం శ్యామ్ ని తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పరామర్శించారు. ఆయన త్వరగ కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. అను నిత్యం ప్రజల సమస్యల పై పని చేసే శ్యామ్ త్వరలో మళ్ళీ విధుల్లో చేరి పనిచేయాలని వారు కోరుకున్నారు. అనంతరం వైద్యం అందిస్తున్న డాక్టర్ తో మాట్లాడి హెల్త్ కండిషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, నగేష్ ముదిరాజ్, రమేష్ యాదవ్, మహేష్ గౌడ్, సాయి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసాన్ని ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించిన..చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, జూన్ 14 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొంత నిధులతో చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం కృష్ణ బృందావన్ కాలనీలో నూతనంగా నిర్మించిన జలమండలి వాటర్ ట్యాంకును పరిశీలించారు. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చౌటకురి బలరెడ్డీ, కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, బిజిలి రాజు, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి, చౌటకూరి సురేందర్ రెడ్డి, తల్లారి యాదగిరి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల పరిరక్షణకు సమన్వయంతో కృషి చేయాలి.

## .కలెక్టర్ శశాంక్



శేరిలింగంపల్లి, జూన్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోకవర్గంలో విలువైన చెరువు స్థలాల పరిరక్షణకు అధికార యంత్రాంగం పటిష్టంగా వ్యవహరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తెలిపారు. చెరువుల పర్యవేక్షణకు నియమించిన అధికారులు విధిగా తమ పరిధిలోని చెరువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో చెరువుల పరిరక్షణపై జిహెచ్ఎంసి..ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశాన్ని జెడ్ సి స్నేహ తో కలిసి కలెక్టర్ శశాంక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పైన అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఎఫ్ టిఎల్, బఫర్ జోన్లలో ఎటువంటి ఆక్రమణలను సహించవద్దని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాటిని ఆక్రమించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, చెరువులని పూర్తిస్థాయిలో పరిరక్షించి ముందు తరాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. చెరువుల పరిరక్షణ కమిటీలతో ఎప్పటికప్పుడు జోనల్ అధికారులు సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇరిగేషన్ శాఖ అధికారులు, చెరువుల పరిరక్షణ కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బహు రక్త దాతకు డాక్టర్ వేణు గోపాల్ కు ప్రశంస బహుమానం"



నిర్మల్ జూన్ 14(తరణం బ్యూరో )నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి బహురక్త దాత డాక్టర్ వేణు గోపాల కృష్ణ 56 సార్లు రక్తదానం చేసి ఎందరికోఆరోగ్యం ప్రాణ దానం చేసి స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఇప్పటికే ఎన్నో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవా ర్డులందుకున్నారు . డాక్టర్ వేణు గోపాల కృష్ణ లఘు చిత్ర ఉత్తమ నటుడిగా, దర్శకుడిగా, నిర్మతగా నంది అవార్డులందు కున్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఉత్తమ రక్తదాతగా బహుమతి అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి యం అండ్ హెచ్ ఓ ధనరాజ్ యం సి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సరోజ. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజేందర్ డాక్టర్ శ్రీనివాస్ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ బ్లడ్ బ్యాంక్ డాఎంమాధవి , డాక్టర్ దశ రత్, సురేష్.. చైతన్య.. ఎల్లేష్, అనిల్, సుధాషన్, రాకేష్, మన్సూర్, విజయ, సాయి, రాము, రాజు పాల్గొని రక్త బహు ప్రధాత డాక్టర్ వేణు గోపాల కృష్ణ ని అభినందించారు.

# విదేశి రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తికి సహాయం



ఖానాపూర్ జూన్ 14(తరణం బ్యూరో )బహరాన్ దేశంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం సుభాష్ నగర్ కాలనీకు చెందిన ఉప్పు నవీన్ కుటుంబానికి ఆర్థిక సహకారం శుక్రవారం అందించారు ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ ఆధ్వర్యంలో 6వేల నగదు ఆర్థిక సహాయంతో పాటు 25 కేజీల బియ్యం బస్తా, కిరాణా సామాగ్రి అందజేసి ఔన్నత్యాన్ని నిలుపుకున్నారు ఈ కార్యక్రమంలో జన్నారపుశంకర్, మెకానిక్ నవీన్, కతులాపురంప్రవీణ్, దాత్రుక. లక్ష్మణ్, కీర్తి రవికుమార్ లోకిని జూని, ఆసిఫ్ అలీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# పాపిరెడ్డి నగర్ లో సామూహిక అక్షరాభ్యాసాన్ని కె.లక్ష్మణ నాయక్ తో కలిసిప్రారంభించిన..చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి





శేరిలింగంపల్లి, జూన్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోకవర్గంలోని పాపిరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయుడు కె లక్ష్మణ నాయక్ తో కలిసి మదర్ సేవ సమిట్ చైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ..పాపిరెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో మదర్ సేవ సమితి ఛైర్మెన్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, కె లక్ష్మణ నాయక్, ఉపా ధ్యాయుల బృందం, అంగన్వాడీ ఉ పాధ్యాయులు, విద్యార్థులకు అక్షరాభ్యాసము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే అన్ని ఉచితం సామూహిక అక్షరాభ్యాసం లో హెచ్ఎం రమాదేవి



ఖానాపూర్ జూన్ 14(తరణం బ్యూరో )ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ సామాగ్రి అన్నీ ఉచితంగా అందిస్తారని అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవడం ఒక వరం గా భావించాలని ఖానాపూర్ మండల పాత ఎల్లాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆసూరి రమాదేవితెలిపారు శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాత ఎల్లాపూర్ లో జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్, అల్పాహారం, వారానికి 3 సార్లు కోడి గ్రుడ్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, 10 వ తరగతి లో 10 జి పి ఎ వచ్చిన విద్యార్థులు కు 0.4 అదనంగా కలపడం వలన బాసర త్రిబుల్ ఐటీ లో అడ్మిషన్స్ లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఎస్ పాత ఎల్లాపూర్ ప్రధానోపాధ్యాయుడు ఆర్థి మారుతీ స్వామి, ఉపాధ్యాయుడు వాల్దా కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 19 మంది మస్కాపూర్ విద్యార్థులు స్కాలర్ షిప్ కు ఎంపిక హెచ్ఎం ఈ నరేందర్ రెడ్డి



ఖానాపూర్ జూన్ 14(తరణం బ్యూరో ) ఎన్ ఎం ఎస్ డిసెంబర్ 2023లో జరిగిన స్కాలర్షిప్ పరీక్షలలో ఖానాపూర్ మండలం మస్కాపూర్ హై స్కూల్ విద్యార్థులు 19 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఈ నరేందర్ రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకులో విద్యార్థులు ఎంపిక కావడం హర్షణీయమని దీనికి గైడ్ ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్ పి నరేందర్ శేఖర్ అంజయ్య కే శ్రీనివాస్ తో పాటు విద్యార్థులను అభినందించారు పాఠశాలలో గ్రామ పెద్దల పేరెంట్స్ కమిటీ ఉ పాధ్యాయుల సహకారంతో సాధించామన్నారు

# ఈనెల 19న నార్సింగి తై బజార్ వేలం

(మెదక్ జిల్లా) జూన్ 14 (తరణం బ్యూరో) మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నార్సింగ్ మేజర్ గ్రామపంచాయతీ తైబజార్ వేలం ఈనెల 19 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు నార్సింగి మండల పంచాయతీ అధికారి డి, నరేష్ ఆధ్వర్యంలో 2024 25 సంవత్సరానికి సంబంధించినా తైబజార్ వేలం నిర్వహించబడును కావున ఆసక్తి ఉన్నవాళ్లు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది

# జోయాలుక్కాస్ షోరూంను ప్రారంభించిన..జయాలుకాస్ గ్రూప్ చైర్మన్ ఎండి



శేరిలింగంపల్లి, జూన్ 14 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోకవర్గం ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జోయాలుక్కాస్ తమ రెండవ సరికొత్త షోరూంను 13 జూన్ 2024న కొండాపూర్ లో ప్రారంభం గురించి ప్రకటించడానికి ఎంతో ఆనందిస్తోంది. తమగౌరవనీయులైన కస్టమర్ల కు సాటిలేని జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో జోయాలుక్కాస్ మిషన్ లో ఈ మైలురాయి మరొక చర్యనిసూచిస్తోంది. కొత్తగా కొండాపూర్ షోరూం అంతర్జాతీయ అందాలతోరూపొందించబడింది, లక్షలాది డిజైన్స్, కలక్షన్స్ ను అందిస్తోంది. కస్టమర్లకు గొప్ప సదుపాయాలు, సాటిలేని కస్టమర్ సర్వీస్ ను ఆశించవచ్చు, ఇది జ్యువెలరీ పరిశ్రమలో శ్రేష్టతకు జోయాలుక్కాస్ వారినిబద్ధతను శక్తివంతం చేస్తోంది. ఈ గొప్ప ప్రారంభోత్సవాన్ని సంబరం చేయడానికి, గోల్డ్, డైమండ్స్, ప్రెషన్, సిల్వర్ జ్యువెలరీ కోసం అన్నిమజూరీ ఛార్జీలపై ఫ్లాట్ 50శాతం ప్రారంభోత్సవపు డిస్కౌంట్ ను అందించడానికిజోయాలుక్కాస్ ఆనందిస్తోంది. ఈ ప్రత్యేకమైన ఆఫర్ 13 జూన్ నుండి 14 జులై2024 వరకు చెల్లుతుంది, అతుల్యమైన ధరలకు విలక్షణమైన జ్యువెలరీకొనుగోలు చేయడానికి కస్టమర్ల కోసం పరిపూర్ణమైన అవకాశం అందిస్తోంది. ప్రారంభోత్సవం సందర్భంగా జోయ్ అలూక్కాస్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్, ఎండీ మాట్లాడుతూ..మేము కొండాపూర్ లో మా రెండవ షోరూంను తెరవడానికి ఆనందిస్తున్నాము, మా ప్రపంచ స్థాయికి చెందిన జ్యువెలరీ, సాటిలేని కస్టమర్ సేవలను మరింత మంది కస్టమర్స్ కు అంద చేస్తున్నాము. ఈ విస్తరణ విలక్షణమైన డిజైన్స్ శ్రేణి, గొప్ప నాణ్యతతో సాటిలేని షాపింగ్ అనుభవం కేటాయించడంలో మా అంకితభావాన్ని సూచిస్తోంది. ఈ గొప్ప ప్రారంభోత్సవాన్ని మాతో కలిసి సంబరం చేసుకోవడానికి, మా ప్రత్యేకప్రారంభోత్సవ ఆఫర్ ప్రయోజనం పొందడానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నాం అని అన్నారు.

# ఫోటోగ్రాఫీ లో సిగ్మా అకాడమీ ప్రశంశ పొందిన ఖానాపూర్ వాసి రాజకుమార్







ఖానాపూర్ జూన్ 14(తరణం బ్యూరో )2024 జూన్ 6 నుంచి 11 వరకు దేశవ్యాప్తంగా సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ ఆధ్వ ర్యంలో 90వ సిగ్మా ఆర్ట్స్ ఫోటోగ్రఫీ లొ నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాసి బి. రాజకుమార్ కు అరుదైన ప్రశంశ లభించింది సిగ్మా కులుమనాలి లో జరిగింది. ఈ వర్ షాప్ కు వివిధ రాష్ట్రాల నుంచి ఫొటోగ్రాఫర్లు హాజరయ్యారు. ఇందులో ఖానాపూర్ కి చెందిన బి రాజ్ కుమార్ ఫొటోగ్రఫీలో ప్రతిభ చూపి ఓపెన్ కేటగిరి లో బ్రోనజ్ మేడల్ సాదించారు ఈ మెడల్ ను సిగ్మా అకాడమీ చైర్మన్ ఎం.సి. శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ నునిర్మల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ సంగం,ఖానాపూర్ ఫొటోగ్రాఫర్లు సన్మానించి అభినందించారు.అరుదైన రికార్డ్ సాధించడం పట్ల స్థానికులు మిత్రులు శ్రేయోభిలాషులు సంతోషం వ్యక్తం చేశారు

# ప్రతి ఒక్క చిన్నారి బడి బాట పట్టి ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దాలి

## కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్..హమీద్ పటేల్



శేరిలింపల్లి, జూన్ 14 (తరణం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న, ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శుక్రవారం జరిగింది. కొండాపూర్ డివిజన్ లో గల కొత్తగూడలో ఏంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో పాల్గొని, పలువురు చిన్నారులకు పలక, బలపాలు, పెన్సిల్లు, పుస్తకాలు పంపిణీ చేసి, మంచిగా చదివి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి చిన్నారులచే అక్షరాలు దిద్దించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు ఏంఈఓ కే. వెంకటయ్య, ఏయన్ఓ కే.రాములు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఏం. నాగయ్య, మౌరి టెక్ ఫౌండేషన్ నిర్వాహకులు స్వర్ణ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ జంగం గౌడ్, నీలం లక్ష్మి నారాయణ ముదిరాజ్, కేశం కుమార్ ముదిరాజ్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, మొహ్మద్ ఖాసీం, మొగుల స్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయ పర్షిలించిన జిల్లా ఎస్ పి జానకి కలెక్టర్ ఆశిష్





నిర్మల్ జూన్ 14(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లాలోని ఎల్లపెల్లి సమీపంలోశు క్రవారం సర్వే నెంబర్ 459 లో నూతన నిర్మించనున్న జిల్లా పోలీసు కార్యాలయాల ప్రాంతాన్ని సందర్శించి, అధికారులకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిలలు పనులపట్ల అధికారులు ఎప్పటి కప్పుడు సమీక్షించి సమాచారం అందించాలని ఆదేశించారు ఈ కార్యక్రమం పాల్గొన్న అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీ ఓ రత్నాకళ్యాణి, తహసీల్దార్ రాజు, తదితరులు ఉన్నారు

# వీడియో కాన్ఫరెన్స్ లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కృషి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ జూన్14(తరణం బ్యూరో )ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నామని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.శుక్రవారం చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాల వారీగా ధరణి దరఖాస్తులు, ఇప్పటివరకు పూర్తి అయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, వివిధ మాడ్యూల్స్, సెషన్స్, కోర్టు కేసులు తదితర అంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మండలాల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, కలెక్టరేట్ ఏవో సూర్యారావు, తహసిల్దార్లు, ఈడీఎం నదీం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు ఈదుగా పారిశుద్ధ్యం





ఖానాపూర్ జూన్ 16(తరణం బ్యూరో ) రానున్న ముస్లిం మైనారిటీల బక్రీద్ పండగ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో గల ఈద్గా పరిసర ప్రాంతాల్ని పరిశు భ్రంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేర్మెన్ రాజురా సత్యం మున్సిపల్ కమిషనర్ మనోహర్ సిబ్బంది మనలా శెంకర్ లు పనులను సమీక్షించారు పండుగకు ఈదుగాను ముస్తాబు చేశారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు అమలుల్లా ఖాన్ సలీం ఖాన్ షబ్బీర్ భాష జహీర్ ఖాన్ షేక్ హైమద్ మున్సిపల్ శాఖకను అభినందించారు

# వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి సీఈఓ గోవింద్

## పెంబి గిరిజన మండలంలో ప్రత్యేక సమావేశం



ఖానాపూర్ (పెంబి )జూన్ 14(తరణం బ్యూరో ) రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సీఈఓ గోవింద్ అన్నారు జిల్లా ఇన్చార్జి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ తో పాటు జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో సూచించిన మేరకు పెంబి మండల గిరిజన ప్రాంతంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు పెంబి మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు ఈ సమావేశంలొ జిల్లా పరిషత్ సి ఇ వో గోవిందు ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ ఐకెపి అంగన్వాడి ఆశా వర్కర్ ఎ ఎన్ ఎం పెంబి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు అధిక వర్షాలతో కలుషితమైన నీటి వల్ల కలరా డెంగ్యూ నివారణ కోసం చర్యలు తీసుకోవాలని గోవింద్ తో పాటు వైద్యాధికారులు సూచించారు ఈ సందర్భంగా గిరిజన మండలం పెంబి పరిసర గ్రామాలు తండాల్లో తగు చర్యలు తీసుకోవాలని వేడి పదార్థాలు భుజించాలని వంట పాత్రలపై మూతలు పెట్టి వ్యాధుల నివారణకుసహకరించాలని ప్రజలను కోరారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికర ఆహారంతో పాటు ఆరోగ్య పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు వీక్షించాలన్నారు చంటి పిల్లలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వెంటది వెంట ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సీఈఓ సూచించారు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ త్రాగునీటి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు

15.06_Thur-Tharanam 1-8.qxd 6/14/2024 8:36 PM Page 7



# 15 నుండి వారం రోజులు యోగ అవగాహన తరగతులు

## ..యోగ గురువు పుల్లేటి సతీష్



(అనకాపల్లి.జూన్14,తరణం ప్రతినిధి)ఈనెల 21న ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉషోదయ విద్యాసంస్థ నందు పిల్లలకు పెద్దలకు స్త్రీలకు పురుషులకు ఈనెల జూన్ 15 నుండి 21 వరకు అనగా ఇంటర్నేషనల్ యోగ డే వరకు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో సూర్య నమస్కారాలు ప్రాణాయము ఆసనాలు ధ్యానం మీద వారం రోజులు పాటు యోగ అవగాహన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ చోడవరం పతంజలి యోగా శిక్షణా కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు మరిన్ని వివరాలు 9291276900 మొబైల్ నెంబర్ సంప్రదించవలసిందిగా కోరారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన టీఎన్ఎస్ఎఫ్ వేణుగోపాల్



రాజంపేట.జూన్.14 (తరణం ప్రతినిధి) రవాణా, యువజన, క్రీడలల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్మోహన్ లు కలిసి ఆయనను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వాసికి మంత్రి పదవి ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి కొల్లు రవీంద్ర ని సత్కరించిన మళ్ల సురేంద్ర,పి సురేష్



(అనకాపల్లి.జూన్14,తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులుగా రెండవసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం విజయవాడ లో మర్యాదపూర్వకంగా రాష్ట్ర బీసీ సాధికార గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర,ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (పి టీ ఎల్ ఎఫ్) స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు విశాఖ ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ పి సురేష్ చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు,ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ సమస్యల మీద నిరంతరం పోరాటం చేసిన మా బీసీ నాయకులు కొల్లు రవీందర్ ని అభినందించి సత్కరించారు.కూటమి అభ్యర్థులను అత్యధిక స్థాయిలో గెలిపించి,నారా చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్రంలో ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీ సోదరులందరూ పెద్ద స్థాయిలో ఓట్లు వేసి గెలిపించారని వారందరికీ ధన్యవాదములుని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేగి కృష్ణ, యల్లపు శ్రీను,దాడి బుజ్జి, మరపురెడ్డి సత్యనారాయణ, ఎస్.భానుచందర్ (అఖి), జొన్నాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ ను కలిసిన పోతుగుంట

రాజంపేట.జూన్. 14 (తరణం ప్రతినిధి )ధర్మవరం ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ యాదవ్ కు వైద్య, ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య కేటాయించినందుకు శుక్రవారం ఆయన చాంబర్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుకుంట రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి వారికి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సత్యకుమార్ ఒక సామాన్య కార్యకర్తగా ఏబీవీపీ నుండి పనిచేసి అనంతరం వెంకయ్య నాయుడు దగ్గర వివిధ రూపాల్లో ప్రభుత్వ పరంగా బాధ్యతలు నిర్వర్తించి అనంతరం వాటికి రాజీనామా చేసి బిజెపిలో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేసేందుకు రావడం జరిగిందని, అనంతరం వారికి బిజెపిలో రెండు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా అవకాశం ఇవ్వడమే కాకుండా వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో వారిని ఇన్చార్జిగా పంపించడం జరిగిందన్నారు. ఏ బాధ్యత ఇచ్చినా ఆయన నిబద్ధతతో పనిచేస్తారని తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తకు కూడా ఉన్నతమైన స్థానం కల్పించేది ఒక బీజేపీ అని, వారికి కేటాయించిన ఈ శాఖ లో నిబద్ధతో పనిచేసి రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే కాకుండా వైద్య ఉన్నత విద్యకు, పేద విద్యార్థులకు



ప్రభుత్వం వైపు నుండి సకాలంలో సహాయ సహకారాలు అందే విధంగా చురుగ్గా పనిచేసి ఆ శాఖకు వన్నె తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై న్యాయవాదుల సంబరాలు

రాజంపేట. జూన్. 14 (తరణం ప్రతినిధి సామాన్య ప్రజలను న్యాయవాదులను వేదనకు గురిచేసిన భూహక్కు చట్టాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ సంతకం తో రద్దు చేసినందుకు టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు వద్ద గల బార్ నందు న్యాయవాదులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ భూహక్కు చట్టం రద్దు కోసం మూడు నెలలు ఉద్యమాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని, చంద్రబాబు నాయుడు ఆ చట్టాన్ని రద్దు చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అలాగే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తానని చెప్పిన హామీని సైతం నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారత్ అసోసియేషన్ అధ్యక్షులు నసరుద్దీన్, సీనియర్ న్యాయవాది కృష్ణ కుమార్, న్యాయవాదులు రమేష్ నాయుడు, వెంకటరమణ, రామచంద్ర రాజు, ఆనంద్ కుమార్, బాసినేని రమేష్, కట్టి సుబ్బరాయుడు, వి.వి రమణ, వెంకటస్వామి,




కాశీ విశ్వనాథ్, గోవర్ధన్ రెడ్డి, తోఫిక్, షాహిద్, అక్షయ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారం.....

అల్లాదుర్గం (తరణం విలేఖరి) జూన్ 14.నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నిరంతర సామాజిక సేవకులు, చంద్ర శేఖర్ ఆచార్య 52 సార్లు రక్తదానంతో పాటు కరోనా వ్యాధితో బాధపడుతున్నవారికి సకాలంలో స్పందించి ప్లాస్మాను అందచేయ్యడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ అన్నారు. శుక్రవారం నాదుహౌజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలోహోనిర్వహించినహోకార్యక్రమంలోహోచంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ రక్తదాత పురస్కారంనుహోరవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ అందజేసిశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వివిధ చికిత్సలు పొందుతున్న రోగులకు రక్తం అవసరం ఏర్పడుతుందని అందుకోసం సమాజం పట్ల బాధ్యత గల సామాజిక సేవా కార్యకర్తలు నిరంతరము రక్తదాన శిబిరాలు పెట్టడం హర్షినియమన్నారు. ఈ సందర్భంగాహోతెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు , చంద్రశేఖర్ ఆచార్యను సభకు పరిచయం చేస్తూ హోగత 25 సంవత్సరాలుగాహో52సార్లు రక్తదానం చెయ్యడం వల్ల అనేకమంది రోగులకు ప్రాణదానం కలిగిందన్నారు. పదుల సంఖ్యలో రక్త దాన శిబిరాలు నిర్వహించి వేలాది మందితో రక్తదానం చేయించారని,అదేవిధంగా మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం చేస్తూ అంగీకార పత్రాన్ని అందజేయడంతో పాటు వివిధ పాఠశాలలో అవయవ దానం గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యులు కే.సత్యనారాయణ, వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి కర్ణన్, తెలంగాణ



రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేషం,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మీశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వనజ రెడ్డి, కార్యదర్శి చందర్ పాలుగోన్నారు. చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందజేయడం పట్ల లయన్స్ క్లబ్ బాద్యులు , వివిధ స్వచ్ఛంద సంస్థలహో ప్రతినిధులు, ఉపాధ్యాయలు, వారి పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు .

# స్వచ్ఛంద రక్తదానం చేయండి

## ప్రాణదాతలు కండి ..

## -జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం జూన్ 14 (తరణం ప్రతినిధి)అనంతపురం జూన్ 14 ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ వినోద్ కుమార్ గత కొద్ది కాలంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు రక్తదాన శిబిరాములు నిర్వహణలో సహకరించిన వారికి కలెక్టర్ వినోద్ కుమార్ వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అనంతపూర్ కి చెందిన జుట్టూరు మహేష్ బాబుకి ఇప్పటివరకు దాదాపు 77 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా నేడు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ గారు ఆహ్వానించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు మీ సంస్థ రక్త బంధం ఆర్గనైజేషన్ రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టూరు మహేష్ బాబు ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అని అన్నారు అనంతరం రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టూరు మహేష్ బాబు మాట్లాడుతూ జూన్ 14న ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఆపద సమయాల్లో అవసరమైన వారికి మానవతా దృకల్పంతో స్వచ్ఛంద రక్తదానం నకు సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు 18 సంవత్సరాలు నిండి కనీసం 45 కేజీలు బరువు కలిగిన వారు




ఎవరైనా లింగ బేధం లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని ప్రతి మనిషి మానవత దృకల్పంతో ముఖ్యంగా యువతీ యువకులు ముందుకు రావాలని రక్తదానం మానవతకు సంకేతమని మనిషి ప్రమాదాల్లో ఉన్నప్పుడు ఆపేసిన సమయాల్లో ఉన్నప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్త సహాయం అవసరమవుతుందని ఈ రక్త సహాయం మనిషికి మానవత్వంతో స్పందిస్తే తప్ప ఏ షాపుల్లోనూ ఏ మాల్ లోను లభించదు కావున ప్రతి మనిషి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనిరక్తదాతల దినోత్సవ ప్రాధాన్యతను గురించి రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మహేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# పి. ఎస్.డిజైన్ మరియు ఖున్ కా రిష్టా ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

కడప, చిన్న చౌక్, జూన్ -14-(తరణం విలేఖరి)-కడపనగరంలో శుక్రవారం పి.ఎస్ డిజైన్ మరియు ఖున్ కా రిష్టా సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవరోజు సందర్భముగా రక్తదానశిబిరం ఏర్పాటుచేయడం జరిగింది. సేవేగమ్యం అనే నినాదంతో ముందుకుసాగుతూ రక్తదానశిబిరాలు ఏర్పాటుచేస్తున్న ఖున్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్,ఈ మంగళవారం కడప నగర ఎన్.టీ.ఆర్ సర్కిల్ పి.ఎస్.డిజైన్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరానికి ముఖ్య అతిధిగా కడప ఎం.యల్.ఎ రెప్పప్పగారి మాధవిరెడ్డి మరియు టీ.డీ.పీ పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొని రక్తదాన ప్రాముఖ్యతను దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.రక్తదానంతో ప్రాణాలను ఎలారక్షించవచ్చనేది వివరించడం అందరిని స్ఫూర్తిదాయకం చేసింది.రోగులు ఈ రక్తదానంవల్ల లబ్ధిపొందుతారని, రక్తదానంచేయడంలో యువకులు ముందుండాలని పేర్కొన్నారు.అలాగే శుక్రవారం పి.ఎస్ డిజైన్ అధినేత ఇంతియాజ్ అహ్మద్ మరియు ఖున్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ యం.తారిఖ్ అలీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.వీరి ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అదే విధంగా ఖున్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న రక్తదానశిబిరం మరియు అవగాహన కార్యక్రమంలో భాగ్యస్వాములు కావడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు.పి.ఎస్ డిజైన్ అధినేత ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కడపలో రక్తదానంచేసి ఆపదలోవున్న రోగులకు ఆ రక్తం ఉపయోగపడటం మాకు సంతృప్తి కలుగజేస్తుందని,ఈ శిబిరంలో 22 మంది సభ్యులు రక్తదానం చేసినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు ఈ



రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తంసేకరించడం జరిగింది.అనంతరం టి డి పి కడపనగర ఉపాధ్యక్షులు పి.మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ ప్రతిఇంట్లో ఒక యువకుడు రక్తదానం చేయడంపట్ల అవగాహన పొందితే ఎందరో యువకులకు రక్తదానం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు.ప్రతిరోగికి అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని కోరారు.అలాగే రక్తకొరత ఎక్కువ ఉండటంతో గర్భిణీ స్త్రీలు,తలసేమియా పేషెంట్లు మరియు ఇతర రక్త హీనతతో బాధపడుతున్న రోగుల కోసం రక్తదాన శిబిరాలు విస్తృతంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ శ్రీను,ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులు అచ్చం నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



అన్నమయ్య జూన్ 14 (తరణం బ్యూరో)రాష్ట్రంలో ఎన్ డీ ఏ కూటమిలో టిడిపి తరపున గెలుపొంది రాయచోటి చరిత్రలో మొట్టమొదటిసారిగా రాష్ట్రక్యాబినెట్ మంత్రిగా ఎన్నిక కావడంతో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం విజయవాడలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంత్రివర్యులు అచ్చం నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలవ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు .. అనంతరం అచ్చం నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా రంజక పాలన రాష్ట్ర అభివృద్దే చంద్రబాబు ధ్యేయం.

### మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

మదనపల్లె జూన్ 14, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,ఏపీ అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం డీఎస్సీపై మొదటి సంతకం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండవ సంతకం,సామాజిక పెన్షన్ల పెంపుపై మూడవ సంతకం,అన్న క్యాంటీన్లు పునఃప్రారంభంపై నాలుగవ సంతకం,నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై ఐదవ సంతకం పెట్టి తన నిబద్ధతను చాటుకున్నారన్నారు.ఏకకాలంలో ఇన్ని సంక్షేమ పథకాల అమలు పైళ్లపై సంతకం పెట్టడం చరిత్రలో ఇదే తొలిసారి అని కొనియాడారు.చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకు సాగుతుందని,మంత్రి మండలి కూర్పులో సామాజిక న్యాయం పాటించారన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల శివన్న,నాగూర్ వలి,బొమ్మిశెట్టి పురుషోత్తం, గంగారపు



రామ్మూర్తి నాయుడు, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, బాలమాలి శేఖర్,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జివీ నాయుడు,కంచర్ల మల్లికార్జున నాయుడు, పూలకుంట్ల హరిబాబు, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ,సాకే లక్ష్మీదేవి,రెడ్డి బూ, శ్యామలమ్మ లు పాల్గొన్నారు.

# రక్త బంధ ఆర్గనైజేషన్ ద్వారా రక్త రక్తదానం

### -ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా రక్తదానం
### -రక్త బంధ ఆర్గనైజేషన్ కన్నా వెంకటేష్



అనంతపురం జూన్ 14( తరణం ప్రతినిధి)ధర్మవరం చెందిన కన్న వెంకటేష్ రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యం ద్వారా దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి అనంతపూర్, కడప, కర్నూలు మూడు జిల్లాల్లో వారి మిత్రులు ద్వారా దాదాపు ఇప్పటివరకు 4500 పైగా బ్లడ్ క్యాంపు నిర్వహించామని ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ అన్నారు. బత్తలపల్లి ఆర్ డి టి హాస్పిటల్ లో తల సేమియా చిన్నారులకు అనునిత్యం రక్తదాతలను పంపిస్తూ ఉండడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా రక్త బంధం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి ధర్మవరం నుంచి అనంతపూర్ దీపు బ్లడ్ బ్యాంక్ వచ్చి తన 24 వ సారి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మరియు బ్లడ్ బ్యాంకు సిబ్బంది కన్న వెంకటేష్ నీ అభినందించారు .ఈ కార్యక్రమంలో కన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ రోజున నా పుట్టినరోజు సందర్భంగా ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగిందని ఇప్పటివరకు 24 రక్తము 22 తెల్ల రక్త కణాలు మొత్తం 46 సార్లు రక్తదానం చేయడం జరిగింది భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేస్తామని అన్నారు .

# గుర్రంకొండ లో రక్తదాన శిబిరం.

### 53 యూనిట్లు రక్తం సేకరణ.
### హెల్పింగ్ మైండ్స్ సేవలకు ప్రశంస పత్రం అందించిన జిల్లా ఆసుపత్రి బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా.భార్గవ్ రెడ్డి.

మదనపల్లి జూన్ 14, (బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ):హెల్పింగ్ మైండ్స్ సేవలను మరింత విస్తృతం చేసేలా తమ వంతు కృషి చేస్తామని గుర్రంకొండ హెల్పింగ్ మైండ్స్ ఇంచార్జ్ లు మొఖద్దర్, ఆబిద్ లు పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుర్రంకొండ లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరం లో 53 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రక్తవర్గీకరణ కనుగొన్న కార్ల్ లాండ్ స్టీనర్ జయంతిని ప్రపంచ రక్తదాతల దినోత్సవం గా జరుపుకుంటరాని,18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని,ఇంకా చాలా మంది రక్తదానం పై అపోహలు కలిగి ఉన్నారని రక్తదానం పై అపోహలు విడాలని, దేశ వ్యాప్తంగా రక్తదాతలుగా నమోదు అవ్వడానికి గూగుల్ ప్లే స్టోర్ లో హెల్పింగ్ మైండ్స్ సొసైటీ యాప్ అందుబాటులో ఉందని, రక్తదాతలు రిజిస్టర్ అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమర,లెక్చరర్



జమీర్,జడ్పి హై స్కూల్ హెడ్మాస్టర్ అహ్మద్ బాషా,పిఈడీ రమేష్ బాబు,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు మహబూబ్, నవాజ్, తకి, సాదిక్, ఫయాజ్, మిథున్, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై ఎంపీడీవోతో చర్చించిన తెలుగుదేశం నాయకులు

అన్నమయ్య జూన్ 14 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గంలో ని వీరబల్లి మండలంలో పలు గ్రామాల్లో నెలకొన్న మంచినీటి సమస్యపై ఎంపీడీవో రామచంద్రారెడ్డి తో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బానుగోపాల్ రాజు,మట్లి సర్పంచ్ నాగార్జునాచారి , సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు ,రామ్మోహన్ రెడ్డి, యువ నాయకులు ధీరజ్ రెడ్డి తదితరులు కలిసి చర్చించడం జరిగింది. పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు వారి వారి గ్రామాల్లోని పల్లెల్లో చెడిపోయిన బోర్లు వాటర్ స్కీముల గురించి ఎంపీడీవోకు వివరించడం జరిగింది. ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణయ్య పిలిపించి ఈ సమస్యలను తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు .కొన్నిచోట్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గడికోట బస్ స్టాప్ వద్దకు వచ్చే మార్గంలో రోడ్డుపై మడుగుల నిలిచి ఉన్న వర్షపు నీటిని తొలగించాలని కోరడం జరిగింది .వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. అక్కడక్కడ నెలకొన్న డ్రైనేజీ సమస్య కూడా ఆయనతో చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంల సర్పంచ్ నాగార్జున ఆచారి ,సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, రామ్మోహన్ రెడ్డి ,ఆంజనేయ రెడ్డి, యువ నాయకులు ధీరజ్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, సలీం, మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ



,విరామృత నాయుడు రాజారాజు ,నాగప్ప నాయుడు, భాస్కర్ రాజు ,ప్రసాద్ రాజు, ఆంజనేయులు ,సిద్దిరాజు, వెంకటరమణ ,చలపతి, సీతారామరాజు ,బాలరాజు, పవన్ కళ్యాణ్, మహేష్, వినయ్, సంజీవ, రామ్మోహన్, రమణ, అలీ బాబు, నాగమ్మ, గంగయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్

కడప, జూన్ 14 (తరణం ప్రతినిధి)సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న కేసుల పరిష్కారం కోసం జూలై 29 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ లు తెలిపారు. కేసులు రాజీ చేసుకునేందుకు కక్షిదారులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జూన్ 25వ తేదీ అనగా శనివారము ఉదయం 10:30 కు నోటీసులు అందుకున్న కక్షి దారులు న్యాయ సేవా సదన్ కడప నందు జరుగు ముందస్తు లోక్ అదాలత్ కార్యక్రమానికి హాజరు కాగలరు అని కోరారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.